

# అనర్ఘ్య

గౌతమ్ లింగా

కవిత్వం

Anarghya

Poetry

*Goutham Linga*

+27 745657589

anarghyabook@gmail.com

Avyuktha Prachuranalu

*First Edition:*
March 2020

*Title & Book Design :*
Brahmam Bhavana Grafix,
Hyderabad. 98482 54745

*Printed at :*
Lepakshi Printers
Hyderabad

*For copies:*
Ramesh Linga
4-3-6/177, Surya Nagar
Khammam Rural, khammam
Telangana - 507003
&
All leading bookstores

₹ 120/-

# అక్షరాలు చెప్పిన బ్రతుకుల్లోకి...


**అనర్ఘ్య కవితామణి** 7
*-డా. ఎం.పురుషోత్తమాచార్య*

**సంఘర్షణకు సాంత్వన వాక్యం గౌతమ్ "అనర్ఘ్య"** 10
*-రాపోలు సీతారామరాజు*

**ఆప్తవాక్యం** 13
*-ఉషా తురగా-రేవల్లి*

**నా మాట** 16
*-గౌతమ్ లింగా*

మధురాంకిత 19
ప్రణతి 21
గరళవాచక 24
సౌందర్యాన్వేషణ 26
చినుకు 28
సంధ్య 30
ప్రళయాక్షర 33
నవకాంక్షిత 35
కష్టామృతవర్షిణి 39
ప్రధన 41
సహస్ర 43
ప్రణవం 46
సాక్షి 48
కృషాణ 50
పిపాస 54
విహ్వల 56
ప్రస్థానం 58
ప్రత్యూష 61
ఆకటి 62
అమ్మ 64
పసిడి వసంతం 66
అరుణ 68
రహదారి 72
అబద్ధం 74
అర్చన 77
విప్లవం 80
అమృతాశ్రువు 85
శ్వేతద్యుతి 91
అభిసారిక 93
శ్రావణి 98
ఆరాధన 100
నవ్య కవిత 103
అద్వైత 106
ఇందీవర 109
అహస్సు 111
తనూజ 113
నివేదిత 115
అంతర్యామి 119
తామసి 121
అనర్ఘ్య 123
విశ్వంభర 125
ఆహ్వానం 129

# మధురాంకిత

మంచితనం మాధుర్యం నేర్పి
మా మార్గం స్వర్గం చేసిన
మీ పద మంజీరములకు
భక్తుడనై నమః సుమములు

నిజాయితీ గొప్పతనం చెప్పి
మా దారికి గమ్యాన్ని చూపిన
మీ జ్ఞాన వివేకానికి
వినమ్రుడనై మనః సుమములు

మార్పుని మా బ్రతుకులకు పరిచయం చేసి
మమ్ము గెలిపించి ఆనందించిన
మీ వాత్సల్యోల్లములకు
దాసుడనై వందవేల కుసుమములు

ప్రేమలతా వ్యాపిత ధరణీతలాన మమ్ము పెంచి
మా మానసములలో అనురాగామృతాన్ని నింపిన
మీ అచంచల అభిమాన లక్ష్మి స్వరూపానికి
నిజమైన మనిషినై వందన సుమములు

# ప్రణతి

అక్షరాలని
అశ్వాల వేగంతో ఉరకలెత్తించిన
సాహితీ సమర సౌరభులు

మాట చెప్పిన ఆంతర్యాన్ని
మనిషి నేర్చిన అనుభవాన్ని
స్వరవీణపై సుస్వరాలు
పలికించిన అమృత మూర్తులు

తేట తెలుగు కన్యల్ని
తపోవాఙ్మయంతో తరింప జేసిన
కవన ఘనులు

దేవదేవుడిని నిద్ర లేపి
బాధ్యత గుర్తు చేసిన
సుప్రభాత ప్రభాత ప్రభువులు

అక్షరాల అందాల్ని
అల్లికల మల్లికలతో
పదాలు చేసిన భాషిక సృజనులు

# చినుకు

కడలినెగబాకిన
అంబుకణికలు
ఆకసానజేరి
అభ్రపథమధనమునుద్భవించిన
అబ్ధిసారములై
కలలుగన్న తల్లి కంటనుండుటకై
చిఱుతడు ఉరికినట్టు
తెల్లవారిపొద్దుకు
పాలమూతులలేగలు దుమికినట్టు
రాణీవాసమునొదలిన
రమణి గమనమున ధరణిని జేరుతూ
పగుళ్ళొచ్చిన పుడమి ఒడలలో
సువాసనలాస్వాదిస్తూ
మేనుని చీల్చుకొచ్చిన
హాలికుని స్వేదబిందువులకు జతకలిసి
రెక్కలూడిన శ్రామిక తనువుని
హత్తుకొని ఓదార్చి
తెగిపడ్డ తాళిబొట్టు నుదిటిన

# నవకాంక్షిత

మార్పొచ్చింది
మొన్నామధ్య కనిపించింది
మార్పు మొహాల్లో వచ్చింది
మనుషుల్లోనేమో అనుకున్నా
మార్పుకోసం వేచిచూడడం
మారి ఆలోచించడం మాని
మార్పుని ఆస్వాదిద్దామనుకున్నా
మార్పుని స్వాగతించే ధైర్యం నాకులేదు
అనుమతించే అదృష్టమూ లేదు
వేచి చూసే ఓర్పు మాత్రం ఉంది

తెగించినిలబడితే
మార్పు చేసే ప్రచండ గాలుల వేగంలో
కొట్టుకుపోతానేమో అని భయమేసింది
నిజంగా నా భయం కొత్త అలవాటు పడకో
పాత నచ్చకో అయ్యుంటుంది
మారి నేను సాధించేదేముంది
మార్పునిబ్బందిపెట్టడం తప్ప

# ప్రణవం

నీ నాదం వినని గొంతుకలు చీల్చుతూ
నీ వాదం బలం చాటుతూ
శతకోటి ఆకాంక్షలను నిజం చేస్తూ
అనంతకోటి అభీష్టాలను సాకారంచేస్తూ
అంకురించిన మార్పుని ఒడిసిపట్టి
శ్రుతి మించిన రాక్షసవాదాన్నితొక్కిపట్టి
కమ్మేసిన జాడ్యాలన్నీ విసిరికొట్టి
ఆకాశాన్నందుకొనే ఉప్పెనవై కదులు

చరిత్ర గతి తిరగరాస్తూ
ఎదురుపడ్డ అన్యాయాన్ని తెగనరుకుతూ
అసుర మూకల తలల్ని మెడలో వేసుకొని
జనారణ్యపు మృగాల రక్తాన్ని గొంతులో పోసుకొని
చలించని చీకటికి వణుకు పుట్టేలా
ప్రశ్నించే పాత పద్ధతుల పొట్టపగిలేలా
నీ లక్ష్యం లక్షణాలకి ఢమరుక ధ్వని వినిపించి మరీ కదులు

నీ శ్వాస ఆకలి కేకల అంతాల్లోంచి
నీ పయనం జీవన గతుల బంధాల్లోంచి

# పిపాస

ప్రసవ వేదనని అనుభవిస్తూ
ఆకలేసి కేకలేసిన నిర్భాగ్యుడి బ్రతుకు చిత్రాన్ని
మళ్ళీ గీస్తా నేనిప్పుడు

సృష్టి ధర్మాలు ఆక్షేపిస్తే
ఉరికొయ్యల చరణపద్మాల ముందు
చిత్తాన్నుంచిన
విచలనజీవికి
వరమిస్తా నేనిప్పుడు

చెదిరిన శోభ
కురిసిన క్షోభ
డప్పులు వాయిస్తుంటే
చెవులొత్తుకు నిలబడ్డ
శని దేవుని ప్రతిరూపానికి
బ్రతుకిస్తా నేనిప్పుడు

నిజాల అస్తిత్వాన్ని బజారు పాలు చేసిన

# అమ్మ

నువ్వు పుట్టించి పెంచి మనిషిని చేసిన
మొదటి మొగాడి నుంచీ
మథించి నిన్ను వధించి
నీతోపాటే మనిషిగా మరణించిన
చిట్టచివరి మగాడి వరకు
పొరపాటున కూడా ఏ మగాడినీ నమ్మకు తల్లీ
అన్నైనా, తమ్ముడైనా, నాన్నైనా అందరూ మృగాళ్ళమే
మానవత్వం మరచిన నీచజాతిలో మేమూ భాగమే

నీ స్తన్యం తో, నీ రక్తం తో ప్రాణం పోసుకొని
జన్మస్థానాన్ని మర్మస్థానమని భ్రమపడి
నువ్వు బ్రతుకుతున్న
ఈ ధరిత్రిలోనే
అమానవిక రూపంతో
సిగ్గులేకుండా మేము కూడా బ్రతికే ఉన్నాం

భయపడుతూ
తమస్సుల రాక్షస నీడలో

# అర్చన

ఏ విశ్వవీణా శృతివిన్యాస శుభశోభితాన
నీ పదం పలికిందో

ఏ సప్తరాగ సంచలిత విధి విలాసాన
నీ హృది తేజరిల్లిందో

ఏ సుమాంజలీ మంజరిల మహిమలకు
నీ స్వరం రాగ మొందిందో

ఏ ప్రణవనాద ప్రజ్వలాజ్వల పరిణితులకు
నీ కవిత ప్రాణమొందిందో

ఏ సుస్వర మనోహర మధురాక్షరమునకు
నీ మౌనం మోక్షమొందిందో

ఏ కమలాక్షుని కరకమల సుస్పర్శతో
నీ అక్షం వెలుగొందిందో

ఏ విశాలాక్షుని విలయలయలకు
నీ కలం చలనమొందిందో

# అమృతాశ్రువు

చాలా సాయంత్రాలు నేను మాట్లాడుతుంటే
వినకుండా మౌనంగా ఉన్నాయి

చాలా మౌనాలలో నేను ప్రజ్వలిస్తుంటే
నా కోపతాపాలు నిరీక్షణలైనాయి

చాలా క్షణాలు నేను ఆలోచిస్తుంటే
మూఢ మాలిన్యాలని దైవాలు చేసాయి

చాలా దైవాలు నేను ఏడుస్తుంటే
నిర్వికార నిర్విరూప నిజ నేత్రాలలో నైమిషాలు వర్షించాయి

నా సాహిత్యంలో భోగించిన భాష
మూఢ విశ్వాసాల భవబంధాలని భేదించింది

నా అంతరంగంలో
ఉర్వినేలే రాజుకి ఉరితీసిన మనిషికి సమసమానత్వం వర్ధిల్లింది

# అభిసారిక

చెలీ
ఏ సరసరస సుక్షణమున నిను చూసితినో
ఏ మాయావిచేచనతో నిను మోహించితినో
ఏ అక్షారవిందముతో నాకు సత్యలోకసాక్షాత్కారమయిందో
ఏ వినీల దేహం నా తపనల తటాక తనువులలో ఇందీవరమయిందో

నా చరణములు
నీ తలంపుల తపనలకై తడబడి త్వరబడి
వడివడిగా అడుగులిడుతున్నవి

నా మనఃదేహాలు
నీ సమ్మోహనాశరములతో
సుమధుర సుమోహనరాగాలాలపిస్తున్నవి

నా ఆకాంక్షలు
ఏకాంక్షమై
సుబౌద్ధేయసంహారమై
నీరజాక్షీ నిరీక్షణలైనాయి

# అద్వైత

నే మాటని నీ బాటని
నే ఇలని నీ కలని
నే నవ్య మనిషికి సవ్య చరిత్రని
నే రాక్షసజాతి వారసత్వాన్ని
కరుణాంతరంగ కిరణాన్ని
అరుణారుణపు ఆవేశాన్ని
సంబరాల అంబరాన్ని
సంపూర్ణాల శూన్యాన్ని
గగనచర గార్ధబాన్ని
చతుష్పాద విహంగాన్ని
సృష్టికి ఆదిని
ఆదికి అంతాన్ని
మనిషిని
దైవాన్ని
అన్నింటా నేనే
అన్నీ నేనే

మాతంగ కన్యలు నా చెలులు
ఆకలి కేకలు నా సఖులు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Anarghya**

* * *